క్లుప్తంగా

నేడు దివంగత వైఎస్సార్ జయంతి

బనగానపల్లె: దివంతగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని స్వగృహంలో ఉదయం 7.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరు

డోన్ టౌన్ : పట్టణ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో ఉన్న ఫారెస్టు పరిధిలో గెస్ట్ హౌస్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 3కోట్లు మంజూరు చేస్తూ శుక్రవారం జీవో జారీ చేసినట్లు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు కమిషనర్ ప్రిన్స్‌పల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు అధికారికి ప్రభుత్వ కార్యదర్శి గుల్జార్ జీవో విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆయన వివరించారు.

జగనన్న సురక్షపై అవగాహన సదస్సు

సంజామల: మండలంలోని ఆర్.లింగదిన్నెలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై వైఎస్సార్‌సీపీ నాయకుడు అన్నెం శివరాం రెడ్డి వలంటీర్లలతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. సంక్షేమ పథకాలు అందని అర్హులను గుర్తించడంతోపాటు కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలతోపాటు 11 రకాల సేలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఆయన సూచించారు.

ఉచిత శిక్షణతోపాటు ఉద్యోగం

డోన్ టౌన్: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో స్కిల్ హబ్ ఆధ్వర్యంలో ఫీల్డ్ టెక్నిషియన్ ఎయిర్ కండిషనర్, డాటా ఎంట్రీ అపరేటర్ కోర్సులలో ఉచిత శిక్షణతోపాటు ఉద్యోగం కల్పించనున్నట్లు ఐటీఐ ప్రిన్స్‌పాల్ ప్రసాద్‌రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రతాప్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రముఖ డాకిన్ సంస్థ స్థానిక ఐటీఐలో ఆధునిక ల్యాబ్ ఏర్పాటు చేసి ఎయిర్ కండిషనర్లపై శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు నిరుద్యోగులు కనీసం పదవ తరగతి చదివి ఉండాలన్నారు. ఈ నెల 15వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్:యు.కొత్తపల్లె, మల్యాల సబ్ స్టేషన్ 33 కేవీలైన్ మరమత్తుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్యాల, యు.కొత్తపల్లె, చనుగొండ్ల, ఎద్దుపెంట, యాపదిన్నే, భి.రామదుర్గం, సీసంగుంతల, ఉంగరానిగుండ్ల గ్రామాలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంటు ఉండదన్నారు. వ్యవసాయానికి ఉదయం 5 గంటల నుంచి సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే చిన్నమల్కాపురం 33కేవీ ఫీడర్ మరమత్తుల కారణంగా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6గంటల వరకు పనులు సాగుతాయని, రైతులు, ఫ్యాక్టరీల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

కోవెలకుంట్ల: స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో వాసగిరి రత్నమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. పట్టణానికి చెందిన 300 మందికి కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసమైన వారిని నంద్యాల శాంతిరాం ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని ఆ ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు వాసగిరి సాయికృష్ణమూర్తి, శోభారాణి తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

బనగానపల్లెరూరల్: యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటసాని ఓబులరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో మండలంలోని మీరాపురం గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు క్రీడా సామగ్రిని దివంగత కాటసాని నాగార్జునరెడ్డి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో కాటసాని ఓబులరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు మా అన్న దివంగత కాటసాని నాగార్జునరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో మీరాపురం వార్డు సభ్యులు బత్తులరామ్మోహన్‌రెడ్డి, యాగంటి ఆలయ మాజీ చైర్మన్ తొటబుచ్చిరెడ్డి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

సంజామల: మండల పరిధిలోని నొస్సంలో శుక్రవారం పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. భీమగుండం రోడ్ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న స మాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు చేశామని ఎస్‌ఐ ప్రతాప్ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రూ.9,200 వేలు స్వాధీనం చేసుకుని కేసు నమెదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని, చిత్రంలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల

బనగానపల్లెరూరల్: పేదల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం బనగానపల్లె సచివాలయం-3, తిమ్మాపురం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. తిమ్మాపురం గ్రామ సచివాలయంలో సర్పంచ్ అల్లె సుప్రజ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో నవరత్నాల పేరుతో అనేక రకాలుగా సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలంటే టీడీపీ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి ఉండేదని, పింఛన్ల కోసం ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు రోజుల తరబడి పంచాయతీ కార్యాలయాలు చుట్టు తిరిగేవారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వలంటీర్ల ద్వారా పార్టీ, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇంటి వద్దకు వచ్చి అందించడం జరుగుతుందన్నారు. తిమ్మాపురం గ్రామ పంచాయతీలో 782 కుటుంబాలు ఉండగా 762 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలను ఉచితం అందజేశారు.

ప్రజల వద్దకే పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలి

పార్టీలకు అతీతంగా అర్హులదరికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజల వద్దకే పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వాదించాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పిలుపునిచ్చారు. గత టీడీపీ పాలనలో ఎక్కడ సంక్షేమ పథకాలు అందలేదని, నీరు చెట్టు పేరుతో ఆ పార్టీ నాయకులు ప్రజల సొమ్మును దోచుకుని దాచుకున్నారని విమర్శించారు. కార్యక్రమంలో డీపీఓ మంజుల వాణి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌యాదవ్, ఎంపీడీఓ శివరామయ్య, మండల ఉపాధ్యక్షుడు మంగవరప్పు లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ అవుకు, బనగానపల్లె మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, గుండంనాగేశ్వరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లె సురేష్‌రెడ్డి, జిల్లెల్ల శివరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, బాల వెంకటయ్య, అవ్వ పుల్లారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, బాలతిమ్మయ్య, నాగరెడ్డి సుబ్బారెడ్డి, రసూల్, పీఎస్ స్వర్ణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే పేదల అభివృద్ధి



విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి

డోన్ టౌన్ : విద్యతోనే పేదల అభివృద్ధి సాధ్యమని, అంకితభావంతో విద్యనభ్యశించి తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం డోన్ పర్యటనకు వచ్చిన ఆయన పట్టణంలోని ఎస్సీ బాలికల,బీసీ బాలికల వసతి గృహాలతో పాటు కస్తూర్బా, అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలతో పాటు సివిల్ సప్‌లై గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై సూచనలు చేశారు. ప్రభుత్వం విద్య కోసం ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల్లో ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు వ్యక్తిగతంగా ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని చెప్పారు. మధ్యాహ్న భోజనం, వసతి గృహాలకు, గురుకుల పాఠశాలలకు ఆగస్టు నుంచి ఫోర్క్ ఫ్రైడ్ రైస్ అందించనున్నట్లు ఆయన తెలిపారు.

మెనూ ప్రకారం పౌష్టికాహారం వడ్డించాలి

బేతంచెర్ల: ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం వడ్డించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి సూచించారు. మండలంలోని సిమెంట్ నగర్ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, బేతంచెర్ల పట్టణంలోని బీసీ బాలురు రెసిడెన్సియల్ స్కూలు, కళాశాల, 7,5,19వ అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. బీసీ బాలుర రెసిడెన్సియల్ స్కూలు వంట గదిని, స్టోర్ రూమ్‌ను పరిశీలించి విద్యార్థులతో సౌకర్యాలపై చర్చించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రుడ్ల నాణ్యత, కంది బేడలు, స్టాక్ రికార్డులు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్ఓ జగన్, అసిస్టెంట్ కంట్రోల్ లీగల్ మెట్రాలజీ జీలానీ బాషా, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, సీఎస్‌డీటీ ప్రసాద్ రావు, తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, ఎంఈఓ సోమశేఖర్, ఐసీడీఎస్ పీడీ నిర్మల, డోన్ సీడీపీఓ శంశాద్ బేగం పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్వేను పకడ్బందీగా చేపట్టాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

కోవెలకుంట్ల: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ రాధిక, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణ రెడ్డి సూచించారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం 1వ గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 15వ తేదీన సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష సదస్సు ఏర్పాటు చేశామన్నారు. శనివారం నుంచి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు వారికి కేటాయించిన ప్రతి ఇంటిని సందర్శించాలన్నారు. అన్ని అర్హతలు ఉండి సంక్షేమ పథకాలు వర్తించని లబ్ధిదారులు, 11 రకాల ధృవీకరణ పత్రాల అందజేసేందుకు యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ గోపీనాథ్, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ పాల్గొన్నారు.

మాటకు కట్టుబడే నేత సీఎం వైఎస్ జగన్



నందవరంలో లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడే నేత అని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98శాతంతోపాటు ఇవ్వనివి కూడా అమలు చేశారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని నందవరం గ్రామంలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కాటసానికి ప్రజల నుంచి అపూర్వస్వాగతం లభించింది. సర్పంచ్ ఖైరూన్‌బీ, ఎంపీటీసీ కంపమళ్ల సుజాత, చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పీఆర్ వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పీఆర్ మురళీమోహన్‌రెడ్డి, తులసిశ్వరరెడ్డి, చెన్నారెడ్డి, అధికారులతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని పేదల కోసం సీఎం... జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాలు చేపట్టారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో సమస్యలన్నింటికి పరిష్కారం లభిస్తుందని, ఏ ఒక్క పేద సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య,మండల ఏఈ రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్ని ఓబులరెడ్డి, దశరథరామిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పీరా, సుబ్రహ్మణ్యం, మారుతి, లోకేశ్వరరెడ్డి, పీఎల్ నరసింహారెడ్డి, రామేశ్వరరెడ్డి, పార్థసారథిరెడ్డి, భక్తవత్సల రెడ్డి, శేషాశేయనారెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

బనగానపల్లెరూరల్: సీఎ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇల్లూరు కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాల తరగతి గదుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ప్లాంట్ పానెల్-డిజిటల్ తరగతులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం హెచ్‌ఎం సోమశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పేదల విద్యాభివృద్ధే లక్ష్యంగా సీఎం నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు, ప్రజల అభ్యర్థన మేరకు పాఠశాలకు రెండు అదనపు తరగతులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. సర్పంచ్ వెంకటరమణ, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ సుబ్బలక్ష్మమ్మ, నాయకులు కర్రెద్దుల సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, సురేంద్రబాబు పాల్గొన్నారు.

మృతిచెందిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు



మాట్లాడుతున్న చైర్మన్ రాజేష్

డోన్ : రూ.6కోట్లతో నిర్మించిన నూతన మునిసిపల్ పరిపాలన భవనంలో మొట్టమొదటి సర్వసభ్య సమావేశం శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఆరు అంశాలను కమిషనర్ వెంకట్రామిరెడ్డి ప్రతిపాదించగా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆబ్కాస్‌లో ఉండి పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన ఆరుగురు కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉపాధి కల్పించేందుకు సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. రోటరీక్లబ్ ఉన్న వీధికి రోటరీక్లబ్ మార్గ్‌గా నామకరణం చేసేందుకు, ఆర్‌టిసి బస్టాండ్ వెనుకాల 50 సెంట్లలో టెన్నిస్ కోర్టు ఏర్పాటుకు సభ తీర్మానించిందని చైర్మన్ తెలిపారు. అనంతరం చైర్మన్‌ను కౌన్సిలర్లు సత్కరించారు. సమావేశంలో వైఎస్ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్ హుసేన్, డీఈ రసూల్, ఏఈ సురేష్, టీపీఓ నాగరాజు, కౌన్సిలర్లు బద్దల సుబ్బలక్ష్మి, మేకల వి మల, వెంకటేశ్వరమ్మ, సుమలత సురేష్, సుకన్య, కురుకుంద పద్మావతి, కళావతి, ఇంధియాజ్, మిట్టా ఉమామహేశ్వరి, మీనాక్షి, శివలక్ష్మి, ఫాతిమాభీ, మౌళాభి, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష లక్ష్యం

ప్యాపిలి: సాంకేతిక సమస్యల మూలంగా సంక్షేమ పథకాలు పొందని అర్హులను గుర్తించడంతోపాటు ధ్రువీకరణ పత్రాలు పొందటానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఈఓఆర్డీ బాలకృష్ణుడు అన్నారు. మండల పరిధిలోని గుడిపాడు, చంద్రపల్లి గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్‌లు జొన్నగిరి సరోజమ్మ, శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్న అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, డీటీ మారుతి, ఆర్‌ఐ సుధాకర్ రెడ్డి, ఏఓ మహబూబ్ బాష, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరెడ్డి, పుల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ముంతాజ్ బేగం, సచివాలయ సిబ్బంది శివ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.